# ఎత్తుకు పై ఎత్తు

రావినూతల రామమూర్తి పంతులు

— (౦) —



బొంబాయి మెయిలు రేణిగుంట దాటి బలే జోరుగా రాజంపేటవైపు పోతోంది. సెకండు క్లాసు బండి. నలుగురు కూర్చుండే అర. వరదాచార్యుల వారొక్కరే అందులో వున్నారు. తిరుపతినుంచి కడపకు కాజోలు వెళ్లుతున్నారు. పెద్ద వకీలు. వయస్సు నలభై అయిదుకు మించదు. మొగాన నిర్దోషిత్వము తాండవిస్తూంటుంది. కొంతసేపు నిద్రపోయినారు. సరిగా నిద్ర పట్టలేదు. రైలు నందలూరు చేరేదానికి ముందుగా మేలుకున్నారు. చొక్కాజేబులో ఉన్న రెండువేల రూపాయల నోట్లకట్టనీ పెట్టెలో ఉన్న రూపాయల సంచినీ పైకి తీసి ఆ రూపాయల్ని లెక్కపెట్టు కుంటున్నారు. రైల్లో అంత మొత్తం పైకి తీయకూడదని ఆ బాఁపడికి తెలియదేమో? అందుకు కారణం ఎవరైనా చూస్తారనే కదా—కాని అతఁడు గాక ఆ బండ్లో మరెవరున్నారు? కడపఁ జేరేవఱకు యెవరూ బండిలో యెక్క రనుకున్నాఁడు.

నందలూర్లో వొక దొరసాని ఆబండెక్కింది. ఆచార్యులవారు చూచారో లేదో? అదేం పైకం లెక్కపెట్టడమో కాని ఏకరీతిగా లెక్కపెడుతూనే ఉన్నాఁడు. బండి కదిలింది; దొరసానివైపు చూడనట్టు చూచాడు ఆచార్యులు. దొరసాని మంచి పైలా పచ్చీసు వయస్సులో ఉంది. ఆటోపమైన వస్త్రాలు ధరించింది.

మనస్సులో భావాలేమో యిప్పుడు చెప్పలేము కాని, ఆచార్యులవైపున్నూ, అతని డబ్బువైపున్నూ ఎగాదిగా—దిగాఎగా—ఒకటే చూడ్డం మొదలెట్టింది. ఆవిఁడ కొంతసేపటికి హఠాత్తుగా లేచి ఆచార్యులముందఱ నిలబడి, అతనికి మిక్కిలి దిగులు కలిగేలాగు "ఏమండీ! ఇదుగో! నీ వా పైకమంతా నాకివ్వాలి. లేకపోతే గొలుసు లాగి బండి నిలిపి నీవు నన్ను బలాత్కారం చేసినావని రిపోర్టుచేసి నిన్ను సర్వ నాశనం జేయిస్తా" నన్నది. పాఠకులు గమనించండి—ఇప్పుడు

ఈ యాచార్యులపని ఒకదిక్కు నూయి ఒకదిక్కు గోయిగా ఉందిగదా? కాని అతఁడేమో తోఁణకలేదు. బహుశః ఈలాంటి సంగనాచుల్ని చాలామందిని చూచాడు గాబోలు–అతఁడదేరీతిగా పైకము లెక్కిస్తున్నాడు. ఆమె యింకొకసారి "ఆపైకం నాకిచ్చివేయి. లేకపోతే గొలుసు లాగి——.......................... అని రైలింజనులాగా అరిచింది. అప్పుడు ఆచార్యులు తలకాయ మెత్తి ఇంగ్లీషు భాషలోనే "మాది మదరాసు. కూర్చోండమ్మా" అని అన్నాడు. ఆమె మరల తన మాటనే సముద్రం హోరులాంటి అరుపుతో అరిచింది. ఆచార్యులవారందుకు "మీరు రీరైనులో ఎప్పుడూ ప్రయాణం చేయలేదంటున్నారా? గుంతకల్లువరకును ఎవరూ ఎక్కరు. విశ్రాంతిగానే వుంటుంది" అన్నాఁడు. ఆమె తన మాటనే మరల గొంతు చించుకొన్నట్లుగా అరిచింది.

అప్పటి కాచార్యులు తన ఎంచుకోడం ముగించి పైకం వగైరాలు పెట్టెలో భద్రపఱచి, ఆఁవిడతో మిక్కిలి వినయంగా ఇంగ్లీషు భాషలోనే "అమ్మా! నిజానికి నాకు బ్రహ్మ చెవుడు. బ్రహ్మాండం బద్దలయినా వినఁబడదు. మీరు పెదవులు కదిలించిందాని వల్లను చూపే అభినయాల వల్లను మీరు మాట్లాడుతున్నారని తెలుసుకుంటున్నాను. కాని మీరన్న దేమిటో నిశ్చయంగా ఒక్క అక్షరమైన వినఁబడలేదు. నాకేమైనా చెప్పతలుచుకున్నవాళ్లు ఒక కాగితంమీద ఆ సంగతులు వ్రాస్తేనేకాని తెలీదు. అయినా, నాకు రాత్రిచూపు సరిగా ఆనదు. నీకు నాతో మాట్లాడవలసిన పను లేమున్నవి?" అన్నాఁడు. అప్పుడు దొరసాని తన నోటుబుక్కులోనుండి ఒక కాగితం తీసి "అయ్యా! నీవిప్పుడు లెక్కపెట్టిన పైకమంతా నాకియ్యాలి——లేకపోతే, గొలుసు లాగి రైలు నిలిపి, నీవు నన్ను బలాత్కరించినట్లు రిపోర్టుచేసి, నిన్ను సర్వ నాశనం జేయిస్తా"నని వ్రాసి యిచ్చింది. ఆచార్యులవారి చూపాన లేదు కాబోలు దాన్ని కన్నులకి దగ్గఱగా పెట్టుకొని చదివాడు. ఇంకా సరిగా తెలియలేదేమో లేచి నిలువబడి దీపానికి సమీపంగా పట్టుకుని చదివినట్టే ఉండి చటాలున గొలుసు లాగినాడు. మూఁడు నిమిషాల్లో బండి ఆగింది. ఎందుకు ఆపబడింది తెలుసుకోడానికి గార్డు ఈ పెట్టెదగ్గఱికొచ్చి విచారిస్తూ, కడపలో ఒక పెద్ద వకీలయిన మన ఆచార్యులవారిని చూచి, పెద్ద వకీలు అవడంచేతను సెల్యూటు చేసి "బండి నిల



పంబడిన కారణం ఏమైనా మీకు తెలుసునా?" అని అడిగేడు. ఆపైన ఆచార్లవారు ఆ దొరసానికీ తనకూ జరిగిన సంభాషణను దెలిపి, ఆమె వ్రాసి యిచ్చిన కాగితము నాతని చేతులో నుంచాడు. ఆ కాగితాల్లోని వ్రాత ఆమెదని ఋజువు చేయుటకును, ఆమెను అరెస్టు చేయుటకును ఎంతో సేపు పట్టలేదు. ఎంతమందినో యీ దొరసాని బోల్తా కొట్టించిందిట గాని యిప్పాళ వకీలు చేతులో బోల్తా పడిపోయింది పాపం.


## మా వ్యాసకారులకి!

తామంతా పంపే వ్యాసాలు మా కార్యాలయానికి ప్రతినెల 5-వ తేదీ లోపుగనే చేర్చేట్టుగా పంపమని ప్రార్థిస్తున్నాం. అప్పుడు వాని వానికి తగినట్ట చిత్రాల్ని బాగా ఆలోచించి, చక్కగా అమర్చడానికి వీలుంటుంది. అలాంటి అవకాశాన్ని మాకు కల్గించాలని వ్యాసకారుల నందఱినీ వేడుకుంటున్నాం. ఇది మరచి పోకండి.

**ఇంద్రజాల మహేంద్రజాలము** ఈ గ్రంథములో జర్మనీగారడి, హస్తలాఘవము, ఆంగ్ల ఇంద్రజాలము, మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, చీట్లపేక తమాషాలు, వినోదవిద్యలు, మనుష్యుని మాయముచేయుట, మామిడిచెట్టును పుట్టించుట, జీవముతో సమాధి యగుట, శరీరము లేని తలచేత మాట్లాడించుట, గాలిలో మనుష్యుని నిలుపుట మొదలగు విచిత్రములున్నవి. దీనిచే మేజక్ చేయగలరు వెల రూ 4

చమత్కార గణితము.—(అచ్చువడు) ఇందులో విచిత్ర వినోద మనోగణితములు, సమస్యలు, చిక్కుప్రశ్నలు, యుక్తి తమాషాలెక్కలు, గణితావధానము గలవు. దీనిని చదివిన తెలివి కలుగును వెల రూ 1

కావలయువారు **పి. ఆర్. జనార్దనం నాయుడు, ఒంగోలు** (గుంటూరు జిల్లా), అని వ్రాయుడు

డబ్బు కావలెనా?

తిరిగి యివ్వకుండా డబ్బును పొందుట కొక మార్గము కలదు. ఇది మీకు యిష్టము లేదా?

**1** రూపాయనిచ్చి రూ **3000** లను పొందుడు.

అప్పు కాదు! కష్టపడి తిరిగి యిచ్చెడి దఫాల వారీ సైకము కాదు పెట్టుబడి కాదు!! మీకు తృప్తియా?

వివరములకు, **చేతి పరిశ్రమల యభివృద్ధి నిధి,** వేలూరు, అని వ్రాయుడు.